కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

అజ్జమర్రిలో ధాన్యం లోడ్ చేస్తున్న లారీని పరిశీలిస్తున్న ఏఈవో భూపాల్

చిలిపిచెడ్, మే 9: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిసున్నదని ఏఈవో భూపాల్ అన్నారు. గురువారం మండలంలోని అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యంలో తాలు, మట్టి, పొలు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం లేకుండా చూడాలన్నారు. కాటా చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు లారీల కొరత లేకుండా చూస్తున్నామన్నారు. ధాన్యాన్ని అమ్మిన వెంటనే తమ పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా బుక్ జిరాక్స్‌లను ఇవ్వలన్నారు. ఆయనతో పీఏసీఎస్ సిబ్బంది నర్సింహులు, బాలరాజు, రైతులు ఉన్నారు.

రైలు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

మాలోత్ ప్రకాశ్(ఫైల్)

రామాయంపేట, మే 9: చెవిలో ఇయర్‌ఫోన్ పెట్టుకుని, బైక్ పట్టుకుని అక్కన్నపేట గ్రామ శివారులో ఉన్న పట్టాలు దాటుతున్న ఓ యువకుడిని రైలు ఢీకొన్న ఘటన బుధవారం రాత్రి జరిగింది. కామారెడ్డి రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మాలోత్ ప్రకాశ్ (25), తన మిత్రుడితో కలిసి రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామ శివారులో ఉన్న రైల్వే ట్రాక్‌కు కొద్ది దూరంలో బైక్‌ను తోసుకుంటూ పట్టాలు దాటుతున్నారు. కామారెడ్డి వైపు నుంచి వస్తున్న రైలు శబ్దం బైక్‌ను రైలు పట్టాలు దాటిస్తున్న ప్రకాశ్‌కు వినబడలేదు. దీంతో రైలు ఢీకొని ప్రకాశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక నుంచి బైక్‌ను తోస్తున్న వ్యక్తి రైలు చప్పుడు విని వెనుక నుంచే పారిపోయాడు. విషయం తెలుసుకున్న కామారెడ్డి పోలీసులు గురువారం ఉదయం అక్కన్నపేటకు చేరుకుని ట్రాక్ వద్దనే పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

'బోస్టన్' డిగ్రీ పట్టా అందుకున్న లహరి

లావణ్య

రామాయంపేట, మే 9: రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ కూతురు అమెరికాలోని బోస్టన్ నార్త్ ఈస్ట్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విభాగంలో గురువారం డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆమె ఇంజినీరింగ్ విభాగంలో మూడేండ్లు స్టడీస్ ఇన్ఫర్మేటిక్ చదివి పట్టా పొందారు. పల్లె శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాంచందర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, ఎస్‌కే హైమద్ అభినందనలు తెలిపారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

మనోహరాబాద్, మే 9: మనోహరాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ సాహెల్ (24) ఈ నెల 6న ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్, ఉపాధ్యక్షుడు ఆర్.భిక్షపతిగౌడ్, సాహెల్ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. యూనియన్ తరుపున బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. సభ్యులు సాయి బాబా, రాజు, మోహన్‌రెడ్డి ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు

విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలైన కుమార్

చేగుంట, మే 9: విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన చేగుంటలోని సబ్‌స్టేషన్ సమీపంలో ఉన్న పాత రాజధాని హోటల్ సమీప ప్రాంతంలో గురువారం జరిగింది. బీహార్‌కు చెందిన బికాష్ రిషిక్ సమీపంలోని పలుగురాళ్ల పౌడర్ తయారీ కంపెనిలో పనిచేస్తున్నాడు. అతని కుమారుడు బికిష్ కుమార్ గురువారం తన ఇంట్లో మిద్ద మీద బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్ గురయ్యాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. విద్యుత్ అధికారులు స్పందించి ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్‌లైన్లను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

రామాయంపేట, మే 9: రామాయంపేట జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని జాతీయ రహదారి మల్లన్న దేవాలయం పక్కన గుర్తు తెలియని వాహనం, గుర్తుతెలియని సుమారు 50 ఏండ్ల వయస్సు గల వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో భద్రపరిచినట్లు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ తెలిపారు.

నర్సాపూర్: ధర్మాసాగర్‌తండాలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: పిల్లికోటాల్‌లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

చిన్నశంకరంపేటలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మనోహరాబాద్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కొట్టాల యాదగిరి ముదిరాజ్

కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- మోసం చేసిన ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధిచెప్పాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్: ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి
- మెదక్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- హామీలు అమలు చేయని పార్టీలకు బుద్ధి చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నర్సాపూర్, మే 9: మోసపూరిత హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సూచించారు. గురువారం కౌడిపల్లి మండలంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ధర్మాసాగర్, పాంపల్లి, సదాశివపల్లి, బూరుగుగడ్డ, కంచాన్‌పల్లి, రాయిలాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఝూటామాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ నాయకులు కులం పేరుతో ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్నివర్గాలకు అందాయన్నారు. మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడంతో పాటు నిత్యావసరాలపై పన్నులు విధించిందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు సాన రామాగౌడ్, ఎంపీపీ రాజునాయక్, వైస్ ఎంపీపీ నవీన్‌కుమార్ గుప్తా, నాయకులు ప్రవీణ్‌కుమార్, దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

కౌడిపల్లి మండలం బూరుగుగడ్డ గ్రామానికి చెందిన కాశబోయిన వెంకటయ్య నర్సాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వస్తుండగా, ఆటో బోల్తాపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి ఇంటికి ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి పరామర్శించారు. వారితో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

మెదక్‌లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ముందుకొస్తున్నదని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం మెదక్ మున్సిపాలిటీలోని పిల్లికోటాల్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, కిశోర్, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు, పథకాలను ఓటర్లకు వివరించారు. కేసీఆర్ పాలనలోనే పేదలకు లబ్ధి జరిగిందన్నారు. పరిపాలన దక్షత కలిగిన మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు ప్రభురెడ్డి, నగేశ్, చాన్, శ్రీనివాస్, రవి, కిరణ్, రుక్మాల్‌చారి, సాయిబాబా, నవీన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల నుంచి తాగు నీరు రావడం లేదు

పిల్లికోటాల్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌కు మూడు రోజుల నుంచి భగీరథ నీరు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్, చైర్మన్‌కు, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మొర పెట్టుకున్నారు. వెంటనే ఎమ్మెల్సీ మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి నీటి సరఫరా విషయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో నీటి సరఫరా సిబ్బందిని పిల్లికోటాల్‌కు పంపించారు.

చిన్నశంకరంపేటలో పద్మాదేవేందర్‌గౌడ్

చిన్నశంకరంపేట, మే 9: హామీలను అమలుచేయని కాంగ్రెస్‌కు ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సూచించారు. గురువారం చిన్నశంకరంపేటలో బీఆర్ఎస్ వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆమెతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు, జడ్పీటీసీ మాధవి, నాయకులు లక్ష్మారెడ్డి, కుమార్‌గౌడ్, హేమావెంకటేశం, హేమాశ్రీను, హేమచంద్రం, శివుడు, దత్తు, ప్రభాకర్, శ్రీనివాస్ న్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపిద్దాం

మనోహరాబాద్, మే 9: ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక సీఎం కేసీఆర్ అని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం కూచారంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి నరేశ్, ఎంపీపీ పురం నవనీతా రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం మహేశ్, మాజీ సర్పంచ్ నాగభూషణం, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు పంజా భిక్షపతి, పాండు, కొనాయిపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

తూప్రాన్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

రామాయంపేటలో గడపగడపకూ ప్రచారం



నర్సాపూర్: ధర్మాసాగర్‌లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మెదక్ ప్రచారంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

రామాయంపేటలో మహిళా సంఘాలతో సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మనోహరాబాద్: ముప్పిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఉప సర్పంచ్ సాదు సత్యనారాయణ



నిజాంపేటలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు రాజు,వెంకటస్వామి



మెదక్ రూరల్: బాలనగర్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మాజీ సర్పంచ్ వికాస్

నర్సాపూర్: బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



చిన్నశంకరంపేట అగ్రహారంలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు

కొల్చారం: వరిగుంతంలో డమ్మీ ఈవీఎంతో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మేఘమాల సంతోష్

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి



టేక్మాల్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

టేక్మాల్: మే 9: మండల కేంద్రంలోని ఎలకుర్తి, శేరిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా పార్టీ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప, మాజీ సర్పంచులు సుప్రజా, వరలక్ష్మి, మాజీ ఎంపీటీపీ సిద్ధయ్య, జిల్లా యువత కార్యదర్శి నాయికోటి సుప్రజా భాస్కర్, నాయకులు గోవింద్‌చారి, సాయిబాబా,మాణిక్యం, రవి, సలావుద్దీన్, సంజీవులు, జయవర్ధన్, మహేందర్, సత్యం ప్రచారం చేశారు.

బీజేపీ నాయకుల మధ్య బాహాబాహీ

మునిపల్లి, మే 9: బీజేపీ నాయకుల మధ్య బాహాబాహీ జరిగి పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. మండలంలోని బుధేరా చౌరస్తాలోని బీజేపీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ మరుసటి రోజు చేపట్టే కార్యక్రమాల గురించి చర్చిస్తున్న సమయం లో బీజేపీ మండల నాయకుడు, సీనియర్ నాయకుల మధ్య మాటలతో మొదలైన గొడ వ, కొట్టుకునే స్థాయికి చేరింది. బీజేపీ సీనియర్ నాయకుడు అయ్యప్ప స్వామి కోసం చేస్తున్న పలు కార్యక్రమాలను తప్పు పడు తూ ఆయనను తిట్టడమే పనిగా పెట్టుకొని గురువారం మండలంలోని బుధేరా చౌరస్తా లోని బీజేపీ కార్యాలయంలో గొడవకు దిగారు. అయ్యప్ప స్వామిని బూతులు తిట్టడంతో ఆయన మండల నాయకుడిపై చెయ్యి వేసుకున్నాడు. దీంతో మండల నాయకుడు కోపంతో అయ్యప్ప స్వామిపై చెయ్యి చేసుకున్నాడు. దీంతో ఈ గొడవ పెరిగి పెద్దదైంది. ఆ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని బుధేరా పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లింది. మండ ల స్థాయి నాయకుడిపై చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వామి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినట్లు అయ్యప్ప స్వామి తెలిపారు.

పోక్సో కేసులో ఒకరికి జీవిత ఖైదు

మెదక్ అర్బన్, మే 9: పోక్సో కేసులో ఒకరికి జీవిత ఖైదుతోపాటు రూ.1,50,000 జరిమానాను మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద విధించినట్లు ఎస్పీ బాలస్వామి గురువారం తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండలంలోని నార్లాపూర్‌కు చెందిన మన్నె నర్సింలుపై నమోదైన పోక్సో కేసులో జీవిత ఖైదు విధించినట్లు తెలిపారు. నేరస్తుడికి శిక్ష పడేలా సాక్ష్యాధారాలు, వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్పెషల్ ట్రయల్ పోక్సో అధికారి పి.రాజ్‌కుమార్, కేసు ఇన్వెస్టిగేషన్ అధికారి, కోర్టు కానిస్టేబుల్ రవిగౌడ్‌ను ఎస్పీ అభినందించారు.

వర్షానికి కూలిన ఇల్లు

నిజాంపేట, మే 9: నిజాంపేట మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంట పొలాలు, నివాస ప్రాంతాలు దెబ్బతిన్నాయి. భారీ వర్షం కారణంగా తిప్పనగుల్ల గ్రామంలో నాయిని యాదగిరికి చెందిన రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదంలో రూ.లక్ష ఆస్తి నష్టం జరిగింది. తమను ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

వర్షానికి కూలిన రేకుల ఇల్లు

గురువుకే పంగనామాలు పెట్టిన 'పొన్నం'

- ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి
- హుస్నాబాద్‌లో రోడ్‌షోలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

హుస్నాబాద్, మే 9: రాజకీయ గురువు చొక్కారావును ఓడించిన జగపతిరావు కొడుకునే వెంటేసుకొని తిరుగుతూ గురువుకే పంగనామాలు పెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై ఆరోపణలు చేయడం విడ్డూరమని కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ అన్నారు. గురువారం సాయంత్రం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన బీజేపీ రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. తనపై పోటీ చేస్తే డిపాజిట్లు కూడా తెచ్చుకోలేని వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని, అలాంటి వ్యక్తి తనపై వ్యక్తిగత దూషణలు చేయడం సిగ్గుచేటన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు బాధితుల పోరాటంలో తాను పాల్గొని బాధితులకు అడుగడుగునా అండగా నిలిచానని, ఆనాడు పొన్నం ప్రభాకర్ ఎక్కడ దాక్కున్నాడని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాంగ్రెస్ నాయకులు నాపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, నాయకులు దొడ్డి శ్రీనివాస్, వెల్ధండి రాజేంద్రప్రసాద్, చిట్టి గోపాల్‌రెడ్డి, బత్తుల శంకర్ బాబు, లక్కిరెడ్డి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంతో ప్రజాస్వామ్యానికి ముప్పు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మే 9: దేశంలో మళ్లీ బీజేపీ గెలిస్తే నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్స్‌లో జరిగిన సీపీఐ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ హుస్నాబాద్ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు. మోదీ వేములవాడకు వచ్చి రాజన్న ఆలయానికి చేసిందేమిటని ప్రశ్నించారు. దేవుళ్ల పేరుతో వచ్చేవారిని నమ్మొద్దన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు మర్రి వెంకటస్వామి, జాగిరి సత్యనారాయణ, గడిపె మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.